GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 217 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | బుధవారం 29-01-2025 | పేజీలు : 3

## 31 నుంచి పార్లమెంటు సమావేశాలు



**టీ మీడియా జనవరి 28,న్యూఢిల్లీ :**

జనవరి 31 నుంచి పార్లమెంటు సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈసారి రెండు విడతలుగా పార్లమెంటు సమావేశాలు జరగనున్నాయని తాజాగా మంగళవారం విడుదల చేసిన పార్లమెంటరీ బులెటెన్ పేర్కొంది. ఈ నెల 31 నుంచి ప్రారంభమై.. ఫిబ్రవరి 13వ తేదీన మొదటి దశ పార్లమెంటు సమావేశాలు ముగియనున్నాయి. రెండో దశలో మార్చి 10వ తేదీన మొదలై.. ఏప్రిల్ 4 వరకు జరగనున్నాయి. జనవరి 31వ తేదీన రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ఉభయసభలనుద్దేశించి ప్రసంగించనున్నారు. ఫిబ్రవరి 1వ తేదీన కేంద్ర ఆర్థికశాఖామంత్రి నిర్మలా సీతారమన్ కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. పార్లమెంటు సమావేశాలకు ఒకరోజు ముందు జనవరి 30వ తేదీన ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయనుందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖా మంత్రి కిరణ్ రిజుజు మీడియాకు వెల్లడించారు. రాబోయే సమావేశాల్లో సభలను సజావుగా నిర్వహించేందుకు ప్రతిపక్షనేతలు సహకరించాలని ఆయన సందర్భంగా విజ్ఞప్తి చేశారు. గత రెండు సెషన్‌లలో గందరగోళం నెలకొంది. పార్లమెంటు ప్రతిపక్ష దెబ్బతిన్నది. ఈ సమావేశాల్లోనైనా ప్రతిపక్షనేతలు, ఇతర ఎంపీలు చర్చల్లో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రతిపక్షం సహకరిస్తేనే పార్లమెంటు పార్లమెంటు పనిచేయడంతోపాటు చర్చలు జరుగుతాయన్నారు.

# కొల్లగొట్టిన సొమ్మునే విదేశీ పెట్టుబడులుగా చూపారు

- రూ.1.80 లక్షల కోట్ల పెట్టుబడులవప్పందాలు
- సీఎం రేవంత్ రెడ్డి





**టీ మీడియా జనవరి 28,హైదరాబాద్ బ్యూరో:**

అంతర్జాతీయ సంస్థలను హైదరాబాద్‌కు తీసుకువచ్చేందుకే దావోస్ వెళ్లామని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ప్రపంచ ఆర్థిక సదస్సులో భారీగా పెట్టుబడులపై ఒప్పందాలు చేసుకున్నామని, దాదాపు రూ.1.80 లక్షల కోట్ల పెట్టుబడులను దావోస్ సదస్సులో ఆకర్షించామని వెల్లడించారు. హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన సంస్థలకు ధన్యవాదాలు తెలిపారు.ఇదే అతిపెద్ద విజయం : మా ప్రభుత్వం సాధించిన విజయాల్లో దావోస్ ఒప్పందాలు అతి పెద్దదని రేవంత్ రెడ్డి పెర్కోన్నారు. హైదరాబాద్‌లో పెట్టుబడులు, వ్యాపారాలపై కొందరు దుష్ప్రచారం చేశారని ఆరోపించారు. ప్రభుత్వంపై కొందరు చేసిన దుష్ప్రచారం పటాపంచలు అయ్యిందని, ప్రభుత్వంపై, రాష్ట్రంపై నమ్మకం ఉంచుతూ భారీ పెట్టుబడులకు చాలామంది ముందుకు వచ్చారని తెలిపారు. ఈ ప్రభుత్వంపై విశ్వాసం ఉంచుతూ అంతర్జాతీయ సంస్థలు భారీ పెట్టుబడులు పెడుతున్నాయని, హైదరాబాద్ నగరాభివృద్ధి అందరిది అని భావిస్తున్న వారికి ధన్యవాదాలు తెలిపారు. తలసరి ఆదాయంలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో ఉందని, స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్శిటీ కోసం సింగపూర్ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నామని వెల్లడించారు. యువతలో సాంకేతిక నైపుణ్యాలు పెంచి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.విఫలం అవుతామేమోనని ఆశపడ్డారు : గత ప్రభుత్వంలోని నేతలు ఇక్కడ సొమ్ము కొల్లగొట్టి విదేశాలకు తరలించారని, ఇక్కడ కొల్లగొట్టిన సొమ్మునే విదేశీ పెట్టుబడులుగా చూపారని సీఎం ఆరోపించారు. మేం భారీ పెట్టుడబడులు తేవడం చూసి కొందరికి కడుపుమంటగా ఉందని, మేం వెళ్లినప్పుడు ఇంతస్థాయిలో పెట్టుబడులు రాలేదని అక్కసుతో ఉన్నారని విమర్శించారు. మేం ఎక్కడైనా విఫలం అవుతామేమోనని ఆశపడ్డారని, ప్రతిపక్షంలోని ఒక నేత అటెన్షన్ డిజార్డర్‌తో బాధపడుతున్నారని ఎద్దేవా చేశారు. చాలా సంస్థలు తెలంగాణ పెవిలియన్‌కు వచ్చి ఒప్పందాలు చేసుకున్నాయని, ఈ ప్రభుత్వం తెచ్చిన ఎనర్జీ పాలసీతోనే పెట్టుబడులు పెరిగాయని అన్నారు. అనుమతుల్లో సరళీకరణ వల్ల సంస్థలు పెట్టుబడులకు ముందుకు వచ్చాయని, చైనాకు ప్రత్యామ్నాయమైన దేశాన్ని ప్రపంచ దేశాలు వెతుకుతున్నాయని పెర్కోన్నారు. అనుకూల వాతావరణం ఉన్న నగరాల వైపే అంతర్జాతీయ సంస్థలు చూస్తాయని వివరించారు.అంతర్జాతీయ సంస్థలను హైదరాబాద్‌కు తీసుకువచ్చేందుకు దావోస్ వెళ్లాం. ప్రపంచ ఆర్థిక సదస్సులో భారీగా పెట్టుబడులపై ఒప్పందాలు చేసుకున్నాం. దాదాపు రూ.1.80 లక్షల కోట్ల పెట్టుబడులను దావోస్ సదస్సులో ఆకర్షించాం. గత ప్రభుత్వ నేతలు ఇక్కడ సొమ్ము కొల్లగొట్టి విదేశాలకు తరలించారు. ఇక్కడ కొల్లగొట్టిన సొమ్మునే విదేశీ పెట్టుబడులుగా చూపారు."

– రేవంత్‌రెడ్డి, సీఎం

## జూన్‌లోగా అన్ని నామినేటెడ్ పదవులు భర్తీ

- ముఖ్య నాయకులతో సీఎం చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్



**టీ మీడియా జనవరి 28,అమరావతి :**

జూన్‌లోపు ప్రభుత్వంలో ఉన్న అన్ని నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఇతర పార్టీల నుంచి నిన్న మొన్న వచ్చి చేరిన వారి కంటే ఎప్పటి నుంచో పార్టీలో ఉండి పని చేసిన వారిని నేతలు ప్రోత్సహించాలన్నారు. మొదటి నుంచి పార్టీని నమ్ముకున్న వారికే పదవులు దక్కేలా చూడాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలదేనని తేల్చిచెప్పారు. 214 మార్కెట్ కమిటీలు, 1100 ట్రస్ట్ బోర్డులు ఉన్నాయని, రానున్న రోజుల్లో ఈ నియామకాలు పూర్తి చేస్తామన్నారు. పదవి పొందినవాళ్ల రెండేళ్ల పనితీరుపై సమీక్ష చేస్తామన్న చంద్రబాబు, దాని ఆధారంగా మళ్లీ నిర్ణయాలు, భవిష్యత్ అవకాశాలు ఉంటాయని వివరించారు.పార్టీని నమ్ముకున్న వారికే పదవులు: వ్యవసాయ మార్కెట్ కమిటీలు, దేవాలయ కమిటీల నియామకంపై ఎమ్మెల్యేలు సరైన ప్రతిపాదనలు పంపాలని సూచించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీలు, దేవాలయ కమిటీల్లో పదవి ఆశిస్తున్న వాళ్లు క్యూబ్స్ (క్లస్టర్, యూనిట్, బూత్, సెక్షన్) విభాగాల్లో సభ్యులుగా ఉండాలన్నారు. కష్టపడిన కార్యకర్తలు, నాయకులకు న్యాయం చేసేలా నామినేటెడ్ పదవులు ఇస్తామని వెల్లడించారు. తెలుగుదేశం ముఖ్య నాయకులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, పార్టీ ఇంఛార్జ్‌లతో సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ప్రభుత్వ కార్యక్రమాలు, పార్టీ వ్యవహారాలు, నేతల పనితీరు వంటి అంశాలపై ఇందులో చర్చించారు. క్లస్టర్, యూనిట్, బూత్, సెక్షన్లో సభ్యులుగా ఉంటేనే నామినేటెడ్ పదవులకు సిఫారసులు చేయాలని నేతలకు సూచించారు. ప్రభుత్వ పని తీరును నిరంతరం పర్యవేక్షించుకుంటూ, మెరుగుపరుచుకుంటూ పని చేయాలని దిశానిర్దేశం చేశారు. 2029లో మళ్లీ గెలిచేలా ప్రతి ఒక్కరి పనితీరు ఉండాలని తేల్చిచెప్పారు.సభ్యత్వ నమోదులో బాగా పనిచేసిన వారిని పదవులు: 7 నెలల కాలంలో ఎన్నో పథకాలు, కార్యక్రమాలు, అభివృద్ధి పనులు చేపట్టామన్న చంద్రబాబు, ఈ విషయాలను నిరంతరం ప్రజలకు వివరించాలని స్పష్టం చేశారు. ఎన్నికల హామీల్లో ఇచ్చిన పథకాలన్నీ అమలు చేస్తామని, విషయంలో వైఎస్సార్సీపీ తప్పుడు ప్రచారాన్ని ఎండగట్టాలని నేతలకు సూచించారు. టీడీపీ సభ్యత్వ నమోదులో బాగా చేసిన వారికి పదవుల్లో ప్రోత్సాహం ఇస్తామన్నారు.

## ప్రధాని మోదీ అమెరికా పర్యటన

- వైట్ హౌస్ కీలక ప్రకటన



**టి మీడియా, జనవరి28,ఢిల్లీ బ్యూరో :**

అమెరికా అధ్యక్షుడు ఇటీవల రెండు సారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో భారత ప్రధాని నరంద్ర మోదీ డొనాల్డ్ ట్రంప్‌కు ఫోన్ చేశారు. ఈ ఫోన్ సంభాషణలు ఇరువురి మధ్య పలు విషయాలను చర్చించారు. త్వరలో ప్రధాని మోదీ అమెరికా పర్యటనకు వెళ్లనున్నారు. ఈ సందర్భంగా వైట్ హౌస్ కీలక ప్రకటన చేసింది..ప్రధాని మోదీ వచ్చేనెలలోనే అమెరికాకు వెళ్ళే అవకాశం ఉంది. ఈ విషయాన్ని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్వయంగా వెల్లడించారు. ట్రంప్‌కి మోదీ ఫోన్‌కాల్ తర్వాత, అమెరికా అధ్యక్షుడి ఈ విషయాన్ని వెల్లడించారు. అమెరికాకు రెండోసారి అధ్యక్షుడిగా ఎన్నికైన డోనాల్డ్ ట్రంప్‌కి ప్రధాని మోదీ ఫోన్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రెండు దేశాల సంబంధాలపై ఇద్దరు నేతలు మాట్లాడుకున్నారు. రెండు దేశాల మధ్య పరస్పర ప్రయోజనకరమైన.. విశ్వాసపూరిత భాగస్వామ్యానికి– భారత్ కట్టుబడి ఉందని ట్రంప్‌కు తెలిపారు మోదీ. భారత్–అమెరికా ప్రజల సంక్షేమానికి, ప్రపంచ శాంతి సౌభాగ్యాల కోసం కలసి పనిచేద్దామని ట్రంప్‌కు వివరించారు మోదీ.మోదీ, ట్రంప్ చర్చలపై వైట్‌హౌస్ అధికారిక ప్రకటన చేసింది. మోదీని అమెరికా పర్యటనకు ఆహ్వానించడంపై ఈ ఫోన్‌కాల్‌లో చర్చ జరిగిందని తెలిపింది. అలాగే రెండుదేశల మధ్య పరస్పర సహకారం పెంపొందించుకోవడంపై ట్రంప్, మోదీ మధ్య చర్చ జరిగిందని అమెరికా అధ్యక్ష కార్యాలయం ఈ ప్రకటనలో వివరించింది. దీంతోపాటు అమెరికా తయారుచేసిన ఆయుధాల కొనుగోళ్లను పెంచాల్సిన అవసరాన్ని భారత్‌కు విజ్ఞప్తి చేసినట్లు వైట్‌హౌస్ తెలిపింది. పారదర్శకమైన ద్వైపాక్షిక వాణిజ్య బంధాన్ని పెంచాలని కూడా మోదీని ట్రంప్ కోరారు. మరోవైపు రెండుదేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యంపై చర్చ జరిగింది. ఈ ఏడాది తొలిసారి భారత్‌లో క్వాడ్ సదస్సు నిర్వహణపై మోదీ, ట్రంప్ ఈ ఫోన్‌కాల్‌లో చర్చించారని వైట్‌హౌస్ వివరించింది.

## ప్రపంచంలోనే అత్యంత ధనిక పార్టీగా బీజేపీ

- పార్టీవద్ద రూ.7,113.80 కోట్లు
- కాంగ్రెస్‌కు వచ్చింది రూ.857 కోట్లే: ఈసీ
- భారత ఎన్నికల సంఘం



**టీ మీడియా, జనవరి 28, ఢిల్లీ :**

కాంగ్రెస్?కు వచ్చింది రూ.857 కోట్లే: ఈసీ : ప్రపంచంలోనే అత్యంత పెద్ద పార్టీగా చెప్పుకుంటున్న బీజేపీ దేశంలోనే అత్యంత ధనిక పార్టీగా నిలిచిందని భారత ఎన్నికల సంఘం పేర్కొంది. 2024 మార్చి 31 నాటికి బీజేపీ వద్ద రూ.7,113.80 కోట్లు, కాంగ్రెస్ వద్ద రూ.857 కోట్లు ఉన్నాయని ఈసీ విడుదల చేసిన డేటా ద్వారా తెలుస్తోంది.

### అంత డబ్బు ఎలా వచ్చిందంటే

2023–24 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ రూ.1,754.06 కోట్లు ఖర్చు చేసిందని ఈసీ డేటా తెలిపింది. 2022–23లో చేసిన ఖర్చు రూ.1,092 కోట్లు కంటే ఇది 60 శాతం ఎక్కువని తెలిపింది. ఇక కాంగ్రెస్ 2022–23లో రూ.192.56 కోట్లు ఖర్చు చేసింది. 2023–24లో రూ. 619.67 కోట్లు ఖర్చు చేసింది. ఎన్నికల కమిషన్?కు అందించిన పార్టీల వార్షిక గణాంకాల ప్రకారం, బీజేపీకి 2023–24లో ఎలక్టోరల్ బాండ్ల ద్వారా రూ.1,685.69 కోట్లు మేర విరాళాలు వచ్చాయి. అంతకు ముందు సంవత్సరంలో కాషాయ పార్టీకి రూ.1294.15 కోట్లు వచ్చాయి. 2022–23లో రూ.648.42 కోట్లు రాగా, గతేడాదిలో రూ.2,042.75 కోట్ల మేర విరాళాలు అందుకున్నట్లు బీజేపీ తన వార్షిక నివేదికలో పేర్కొంది. కాంగ్రెస్? పార్టీకి 2023–24లో విరాళాల ద్వారా వచ్చిన రూ.1129.67 కోట్లతో కలిపి మొత్తం రూ.1225.11 కోట్లు వచ్చినట్లు ఈసీకి ఇచ్చిన ఆడిట్ నివేదికలో పేర్కొంది. 2024 మార్చి 31 నాటికి కాంగ్రెస్?కు ఎలక్టోరల్ బాండ్ల ద్వారా రూ.828.36 కోట్లు వచ్చాయని తెలిపింది.

### పార్టీల ఆదాయం - ఖర్చులు

ఒక సంవత్సర కాలంలోనే ప్రకటనల కోసం బీజేపీ రూ.591 కోట్లు ఖర్చు చేసింది. ఇందులో ఎలక్ట్రానిక్ మీడియా కోసం రూ.434.84 కోట్లు, ప్రింటెడ్ మెటీరియల్ కోసం రూ.115.62 కోట్లు ఖర్చు చేశారు. అధికార పార్టీ 2023–24లో విమానం/హెలికాప్టర్ల కోసం రూ.174 కోట్లు ఖర్చు చేసింది. 2022–23లో రూ.78.23 కోట్లు ఖర్చు చేసింది. అభ్యర్థులకు రూ.191.06 కోట్ల మేర ఆర్థిక సహాయం అందించింది. అంతకు ముందు ఏడాది రూ.75.05 కోట్లు ఇచ్చింది. 2024లో సమావేశాల కోసం బీజేపీ రూ.84.32 కోట్లు, 2023–24లో మోర్చాలు, ర్యాలీలు, ఆందోళనలు, కాల్ సెంటర్ల నిర్వహణకు రూ.75.14 కోట్లు ఖర్చు చేసింది.మరోవైపు కాంగ్రెస్ 2023–24లో ఎలక్ట్రానిక్ మీడియాపై రూ.207.94 కోట్లు, ప్రింటెడ్ మెటీరియల్‌పై రూ.43.73 కోట్లు ఖర్చు చేసింది. 2023–24లో విమానాలు/హెలికాప్టర్ల కోసం రూ.62.65 కోట్లు ఖర్చు చేసింది. అభ్యర్థులకు రూ.238.55 కోట్ల ఆర్థిక సాయం అందించింది. మార్చి 31, 2024 నాటికి ప్రచార ఖర్చుల కోసం రూ.28.03 కోట్లు, సోషల్ మీడియా కోసం రూ.79.78 కోట్లు ఖర్చు చేసింది. 2023–24లో పార్టీ మాజీ చీఫ్ రాహుల్ గాంధీ నేతృత్వంలోని భారత్ జోడో యాత్ర 2 కోసం రూ. 49.63 కోట్లు ఖర్చు చేశారని కాంగ్రెస్ తన ఆడిట్? రిపోర్ట్?లో పేర్కొంది. 2022–23లో భారత్ జోడో యాత్రకు రూ.71.84 కోట్లు ఖర్చు చేశారని తెలిపింది.



## మళ్లీ అధికారంలోకి వచ్చేది మేమే

- పోలీసులకు వడ్డీతో సహా చెల్లిస్తాం
- రైతు మహాధర్నాలో బీఆర్ఎస్ ప్రెసిడెంట్ కేటీఆర్

**టి మీడియా, జనవరి28,నల్లగొండ :**

స్థానిక సంస్థల ఎన్నికలు ముగియగానే కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాను నిలిపివేస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మంగళవారం నల్లగొండ పట్టణంలోని గడియారం సెంటర్ లో బీఆర్ఎస్ నిర్వహించిన రైతు మహాధర్నాకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కేసీఆర్ హయాంలో 11 విడతలుగా రైతుబంధు పథకం కింద రైతుల అకౌంట్లలో రూ. 73 వేల కోట్లను వేసినట్లు గుర్తు చేశారు. ఆరోగ్యశ్రీ అంటే వైఎస్ఆర్ అని, రైతుబంధు అంటే కేసీఆర్ అని గుర్తొస్తారని చెప్పారు. రాష్ట్రంలో కేసీఆర్ ఆనవాళు లేకుండా చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి పదేపదే చెబుతున్నారని, ఆ కుట్రలో భాగంగానే కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతుబంధు పథకాన్ని బందు చేయాలని యత్నిస్తున్నారని ఆరోపించారు.

### కాంగ్రెస్‌ను నిలదీయండి

అధికారంలోకి వస్తే ఎకరానికి రూ.15000 ఇస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ఎకరానికి రూ. 12000 మాత్రమే ఇస్తానని మోసం చేస్తున్నాడని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్కొక్క ఎకరానికి రూ. 17,500 బాకీ ఉందని, ఆ డబ్బు చెల్లించాలని కాంగ్రెస్‌ను రైతులు నిలదీయాలని పిలుపునిచ్చారు. సాయుధ తెలంగాణ పోరాటంలో నల్లగొండ జిల్లా కీలక పాత్ర పోషించిందని, రైతు సమస్యల పట్ల కాంగ్రెస్

3లో..

# అక్రమ వలసదారులపై వేటు

- సైనిక విమానాల్లో వెనక్కి
- ట్రంప్ హయాంలో

అసలేం జరుగుతోంది?



**టీ మీడియా జనవరి 28,న్యూఢిల్లీ :**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ఎన్నికల ప్రచారంలో అక్రమ వలసదారులపై విరుచుకుపడ్డారు. వారిని దేశం నుంచి తరిమేస్తానన్నారు. అందుకు తగినట్లుగానే అధికారంలోకి రాగానే ట్రంప్ ఇమ్మిగ్రేషన్?కు సంబంధించి 10 ఎగ్జిక్యూటివ్ ఆర్డర్స్?పై సంతకం చేశారు. చెప్పిన వాగ్దానాలను అమలు చేసేందుకు అనేక ఆర్డర్లను కూడా జారీ చేశారు. అయితే వాటిల్లో కొన్ని చట్టపరంగా సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. మరికొన్ని అమలు అవ్వడానికి సమయం పట్టొచ్చు. ఏది ఏమైనప్పటికీ ట్రంప్ చర్యలతో ప్రస్తుతం ఎప్పుడు ఏమి జరుగుతుందో అని వలసదారులు ఆందోళనలు చెందుతున్నారు.

**అక్రమ వలసరాదుల అరెస్టులు**

జనవరి 23 నుంచి 27 వరకు రోజుకు సగటున 710 అరెస్ట్?లు జరిగినట్లు యూఎస్? ఇమ్మిగ్రేషన్, కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్(ఐసీఈ) తెలిపింది. జనవరి 26 నుంచి అరెస్ట్?ల సంఖ్య మరింత పెరిగిందని పేర్కొంది. అదే జో బైడెన్? కాలంలో రోజువారీ అరెస్ట్?లు 311గా ఉండేది. 2013లో రోజువారీ అరెస్ట్?లు సగటున 636గా ఉంది. ప్రస్తుతం అక్రమ వలసదారుల్ని గుర్తించేందుకు ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నాయి. వలస సేవలు, హోంలాండ్ భద్రత, ఎఫ్‌బీఐ, డ్రగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, బ్యూరో ఆఫ్ ఆల్కహాల్, పొగాకు, ఆయుధాలు, పేలుడు పదార్థాల అధికారులు ఈ గాలింపు చర్యల్లో పాల్గొంటున్నారు.

**డిపోర్టేషన్**

సరైన పత్రాల్లేకుండా దేశంలోకి ప్రవేశించి నివాసముంటున్న వారిని పెద్దఎత్తున స్వదేశాలకు తిప్పి పంపుతున్నారు(డిపోర్టేషన్). ఇందుకోసం సైనిక విమానాల్ని వినియోగిస్తున్నారు. ఇప్పటి వరకు ఎంత మందిని వెనక్కి తిప్పి పంపించారో ఐసీఈ చెప్పలేదు. అదే బైడెన్? కాలంలో 12 నెలల వ్యవధిలోనే 2,70,000 కంటే ఎక్కువ మందిని వెనక్కి పంపినట్లు పేర్కొంది.

**చేతులకు బేడీలతో వెనక్కి**

అమెరికా నుంచి వచ్చే అక్రమ వలసదారుల విమానాలను అనుమతించేందుకు తొలుత నిరాకరించిన కొలంబియా, ట్రంప్ టారిఫ్ హెచ్చరికలతో దిగొచ్చింది. అమెరికా సైనిక విమానాలను దేశంలోకి ప్రవేశించకుండా నిషేధిస్తామని చెప్పి వాటిని వెనక్కి పంపించారు కొలంబియా అధ్యక్షుడు గుస్తావో. దీంతో కొలంబియా నుంచి తమ దేశానికి దిగుమతయ్యే వస్తువులపై 25 శాతం టారిఫ్ విధిస్తామని ట్రంప్? హెచ్చరించారు. అంతేకాదు ఈ టారిఫ్?లు మరో వారంలో 50 శాతానికి పెరుగుతాయని పేర్కొన్నారు. దీనితో కొలంబియా వెనక్కి తగ్గింది. ఇక బ్రెజిల్ నుంచి అక్రమంగా వలస వచ్చిన వారిని గొలుసులతో కట్టి చేతులకు బేడీలు వేసి సైనిక విమానం ఎక్కించి మరి వెనక్కి పంపించిట్లు కథనాలు వెలువడ్డాయి. 80 మందితో అమెరికా నుంచి విమానం గ్వాటెమాలాకు వెళ్లింది.

**మొబైల్ యాప్‌పై నిషేధం**

మెక్సికో సరిహద్దు దాటి రెండళ్ల అనుమతితో అమెరికాలోకి ప్రవేశించడానికి ఉపయోగిస్తున్న సీబీపీ వన్ అనే మొబైల్ యాప్?ను ట్రంప్ నిషేధించారు. ఇప్పటి వరకు ఆ యాప్? ద్వారా మిలియన్ మంది ప్రజలు అమెరికాలో ప్రవేశించారు. క్యూబా, వెనెజువెలా,

3లో..



## సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా జాన్ వెస్లీ

**టీ మీడియా జనవరి 28,హైదరాబాద్ :**

భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు తెలంగాణ కార్యదర్శిగా జాన్‌వెస్లీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంగారెడ్డి వేదికగా జరిగిన మహాసభల్లో ఆయన పేరును అధికారికంగా ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నుంచి ఆ పార్టీని నాయకత్వం వహించిన మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్రం రిలీవ్ అయ్యారు. దాదాపు మూడుసార్లు రాష్ట్ర కార్యదర్శిగా తమ్మినేని వీరభద్రం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈసారి బడుగు బలహీనవర్గాలకు అవకాశం ఇవ్వాలనే లక్ష్యంతో జాన్ వెస్లీకి అవకాశం ఇచ్చారు. ఈనెల 25న బహిరంగ ప్రదర్శనతో ప్రారంభమైన మహాసభ నేడు ముగిసింది. ఈ సభల్లో రాష్ట్ర ప్రముఖులతో పాటు జాతీయ నేతలు కూడా పాల్గొన్నారు.రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుగా జి.నాగయ్య, ఎస్.వీరయ్య, జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్, టి.జ్యోతి, మల్లు లక్ష్మి, ఎం.డి. అబ్బాస్, చుక్క రాములు, పాలడుగు భాస్కర్, టి.సాగర్, పి.ప్రభాకర్, బి.రవికుమార్, నున్నా నాగేశ్వరరావు, ఎం.డి. జహంగీర్ లను మహాసభ ఎన్నికయ్యారు.

# పొలిటికల్ సీన్‌లో కనిపించని మల్లారెడ్డి

• సైలెంట్‌కి కారణం ..?



**టి మీడియా, జనవరి28,మేడ్చల్ :**
మాస్ మల్లన్న.. తెలంగాణ రాజకీయాల్లో ఆయన ఒక సోషల్ మీడియా స్టార్. పబ్లిక్లో భలే క్రేజ్..! ఎక్కడికి వెళ్లినా ఆయనతో సెల్ఫీ దిగడానికి పోటీలు పడే జనం. కొన్ని సందర్భాల్లో మాజీ మంత్రి కేటీ రామారావు సైతం నాకంటే మల్లన్నకే ఎక్కువగా క్రేజ్ ఉందని చెప్పిన సందర్భం. ఆయనే మన మాజీ మంత్రి మల్లారెడ్డి. యూత్‌ను అట్రాక్ట్ చేసే డైలాగ్స్‌తో, ఫ్లీజ్ వాయిస్ తో ఆయనే చెప్పే పంచ్ డైలాగులు సోషల్ మీడియాలో రీల్స్ రూపంలో తిరుగుతూ ఉంటాయి.ఆయనే రాజకీయాల్లో అంతే చురుగ్గా కనిపిస్తూ ఉంటారు. అసెంబ్లీలో మాట్లాడిన నవ్వులే నవ్వులు. ఆయననే చామకూర మల్లారెడ్డి. మొదటిసారిగా 2014లో మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులుగా తెలుగు దేశం పార్టీ తరుపున గెలుపొంది, కొద్ది రోజులకే గులాబీ కండువా కప్పుకున్నారు. 2018 ఎన్నికల్లో మేడ్చల్ నుంచి బీఆర్ఎస్ తరపున ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచారు. వెంటనే కేసీఆర్ కేబినెట్‌లో చోటు దక్కించుకున్నారు. మొన్నటి ఎన్నికల్లో కూడా మేడ్చల్ నుంచి మళ్లీ రెండోసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు మల్లారెడ్డి.మంత్రిగా ఉన్నప్పుడు హల్చల్ చేసిన మాస్ మల్లన్న గత కొద్ది నెలలుగా మాత్రం చాలా సైలెంట్‌గా కనిపిస్తున్నారు. రాజకీయ ప్రసంగాలు లేవు, పవర్ ఫుల్ డైలాగులు లేవు, అసలు మీడియాలోనే కనిపించకుండాపోయారు. అంత యాక్టివ్‌గా ఉండే మాజీ మంత్రి మల్లారెడ్డి ఎందుకు ఇంత తెరవ వెనక్కి వెళ్లిపోయారని పార్టీలో చర్చ జరుగుతుంది. ఇందుకు కారణం ఆయన మనవరాలు పెళ్ళికి ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి రావడమే అని కొంత మంది కార్యకర్తలు బహిరంగంగానే గుసగుసలాడుకుంటున్నారు. మల్లారెడ్డి యూనివర్సిటీ, మల్లారెడ్డి కాలేజీలు ఇలా భారీ ఎత్తున విద్యాసంస్థలు ఉన్న మల్లారెడ్డి ప్రభుత్వంతో కొరివి పెట్టుకోవడం ఎందుకు అని సైలెంట్ గా ఉన్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన మొదట్లో ఆయనే భారతీయ జనతా పార్టీలోకి వెళదామని ఆలోచన కూడా చేసినట్లు కార్యకర్తలు అంటున్నారు. అది కుదరక కాంగ్రెస్ కండువా కప్పుకోనైన వ్యాపారాలు కాపాడుకుందాం అనుకుంటే, అక్కడ అడ్డుపుల్ల పడిందంట..! మనవరాలు పెళ్ళికి ముఖ్యమంత్రి హాజరు కావడం, పెళ్లి కార్డు పేరుతో ఇటు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడును కలవడం, మొత్తానికి మల్లన్న ఏదో సెట్టింగ్ చేసుకున్నారని పార్టీలో గుసగుస. అందుకోసమే గులాబీ పార్టీలోనే ఉన్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎక్కడ మాట్లాడకుండా ఉంటున్నారట. అసలు హడావుడి కనిపించడం లేదట.ఇదిలావుంటే, బీఆర్ఎస పార్టీ కార్యక్రమాల్లో కూడా ఎప్పుడో ఒకసారి కనిపిస్తున్నారు మాజీ మంత్రి మల్లారెడ్డి. మీడియాకు ఎప్పుడు అందుబాటులో ఉండి, సోషల్ మీడియాకు కావలసినంత మసాలా అందించే ఈ మాస్ మల్లన్న ఇప్పుడు మాత్రం కొద్ది రోజులు బ్రేక్ అంటున్నాడట.

## అఘోరీ నాగసాధువు హల్‌చల్..

• కత్తితో ఆలయం వద్ద ఉన్న భక్తులపైకి



**టీ మీడియా జనవరి 28,సిద్దిపేట:**
లేడీ అఘోరీ మరోసారి హల్చల్ చేసింది. ఆలయ రాజగోపురం నుండి ప్రధాన ద్వారం గుండా స్వామివారి దర్శనం కల్పించాలని ఆలయ అధికారులను కోరింది. అందుకు ఆలయ సిబ్బంది నిరాకరించడంతో హంగామా సృష్టించింది. ఏకంగా తన దగ్గర ఉన్న కత్తితో ఆలయం వద్ద ఉన్న భక్తులపైకి దూసుకెళ్లింది. ఆ ఘటనతో అక్కడ ఉన్న భక్తులందరూ ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు.సిద్దిపేట జిల్లాలో ఉన్న ప్రముఖ శైవక్షేత్రమైన కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయంలో అఘోరీ నాగసాధువు హల్‌చల్ చేసింది. మంగళవారం(జనవరి 28) ఉదయం ఆలయ రాజగోపురం నుండి ప్రధాన ద్వారం ద్వారా స్వామి వారి దర్శనం కల్పించాలని ఆలయ అధికారులను కోరింది. అయితే బట్టలు వేసుకుని స్వామివారి దర్శనం చేసుకోవాలని, లేదంటే దర్శనానికి అనుమతి లేదని ఆలయ అధికారులు తేల్చి చెప్పారు. ఆ కోపంతో తిరిగి కారులో కూర్చొని బయటకు రాకపోవడంతో ఆలయ అధికారులు అభ్యంతరం వ్యక్తం చేశారు. అక్కడి నుంచి తరలించేందుకు ప్రయత్నించారు.ఈ క్రమంలోనే లేడీ అఘోరీని దుస్తులు వేసుకోవాలని కోరారు. ఈ సమయంలో ఆలయ రాజగోపురం వద్ద భక్తులు అఘోరీని చూసేందుకు భారీగా భక్తులు రావడంతో టెన్షన్ వాతావరణం నెలకొంది. ఆ కోపంతో తన కారులో ఉన్న కత్తితో పలువురు భక్తులపై దాడి చేసేందుకు ప్రయత్నించింది నాగ సాధువు. అనంతరం ఆలయ అధికారులు నచ్చచెప్పడంతో బట్టలు వేసుకుని స్వామివారి దర్శనం చేసుకుని కొమురవెల్లి నుండి వెళ్ళిపోయింది. దీంతో ఆలయ అధికారులు ఉపిరి పీల్చుకున్నారు.

## రౌడీషీటర్‌పై ఆరు నెలల బహిష్కరణ.. సీఐ కృష్ణ



**టి మీడియా, జనవరి28,సిరిసిల్ల:**
రౌడీషీటర్ మోయిజ్‌పై ఆరునెలల పాటు జిల్లాలో బహిష్కరణ విధించామని, రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఎక్కడ కనిపించినా పోలీసులకు వెంటనే సమాచారం అందించాలని సిరిసిల్ల పట్టణ సీఐ కృష్ణ తెలిపారు.మంగళవారం సీఐ మీడియాతో మాట్లాడుతూ%ొ% సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో 11కేసుల్లో నిందితుడిగా ఉండి చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడుతూ శాంతిభద్రతలకు భంగం కలిగిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న రౌడీషీటర్ మహమ్మద్ మోయిజ్ పాషా అలియాస్ మోయిజ్ అనే వ్యక్తిని జిల్లా నుండి ఆరు నెలలు బహిష్కరించినట్లు వివరించారు. మోయిజ్ జిల్లాలో ఎక్కడైనా కనపడితే పోలీస్ వారికి సమాచారం అందించాలని తెలిపారు. సిరిసిల్ల పట్టణం సుభాష్ నగర్ కి చెందిన మోయిజ్ పట్టణ పోలీస్ స్టేషన్ లో 11 (హత్య, హత్యాయత్నం, ఆర్మ్స్ యాక్ట్, బెదిరింపులకు పాల్పడిన, యూట్యూబ్ చానల్ వేదికగా వ్యక్తిని విచక్షణారహితంగా కొట్టడం) కేసుల్లో నిందితునిగా ఉన్నాడని వివరించారు.

## మావోయిస్టు కీలక నేత చందన మిశ్రా అరెస్ట్



**టి మీడియా, జనవరి28,చింతూరు:**
మావోయిస్టు జిల్లా నాయకుడిని చింతూరు పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారు. తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌కి చెందిన చందన మిశ్రా అలియాస్ నగేష్ 2018 సంవత్సరానికి ముందు మావోయిస్ట్ పార్టీకి ఆకర్షితుడై మావోయిస్ట్ పార్టీలో జాయిన్ అయ్యాడు. మావోయిస్ట్ పార్టీలో జాయిన్ అయి మావోయిస్ట్ కార్యకలపాల్లో చురుకుగా పనిచేస్తూ అంచెలెంచలగా ఎదుగుతూ జిల్లా నాయకుడుగా ఎదిగాడు. ఈ క్రమంలోనే 2018 వ సంవత్సరంలోనే ఇతనిపై చింతూరు పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని ఎటపాక పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయి అప్పటీ పోలీసులు మిశ్రాను అరెస్ట్ చేసి రిమాండ్‌కి తరలించారు. జైలుకి వెళ్ళి వచ్చిన తరువాత మిశ్రా తన తీరు మార్చుకోకుండా మళ్ళీ మావోయిస్ట్ పార్టీలోనే కొనసాగుతూ మావోయిస్టు పార్టీలో పని చేస్తున్నాడు.ఈ క్రమంలో 2024 వ సంవత్సరంలో చింతూరు పోలీస్‌స్టేషన్, ఏడుగుర్రాలపల్లి అవుట్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మల్లంపేట గ్రామ శివారు అటవీప్రాంతంలో మావోయిస్ట్ దళ సభ్యులు సోడి బామన్, నాగేశ్వరరావులతో కలసి మందు అమర్చిన కేసులో నిందితుడుగా ఉన్నాడు. ఈ క్రమంలో మావోయిస్ట్ నాయకుడు మిశ్రాపై పోలీసులు నిఘా పెట్టారు ఇదే తరుణంలో చింతూరులో సంచరిస్తుండుగా సమాచారం అందుకున్న పోలీసులు ఆయన అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కి తరలించినట్లు చింతూరు ఎస్సై పేరూరి రమేష్ తెలిపారు.



## రెగ్యులర్ ఈవోను నియమించండి

• మంత్రి సీతక్కకు ఎమ్మెల్యే విజ్ఞప్తి

**టి మీడియా, జనవరి28,బాసర :**
బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవి అమ్మవారి ఆలయానికి రెగ్యులర్ ఈవోను నియమించాలని మంగళవారం హైదరాబాదులోని క్యాంపు కార్యాలయంలో జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్కను ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ కోరారు.ఫిబ్రవరి 1 నుండి 3 వరకు వసంత పంచమి ఉత్సవాల నేపథ్యంలో భక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున సౌకర్యాలు అధికంగా కల్పించాలన్నారు. ఇంచార్జ్ ఈవోలతో ఇబ్బందులు పడుతున్నారని, రెగ్యులర్ ఈవోను నియమిస్తే ఇబ్బందులు తొలగుతాయని, ఆలయ అభివృద్ధికి పుష్కరాలు రానున్న నేపథ్యంలో రూ.42కోట్ల నిధులను విడుదల చేసి అభివృద్ధి పనులను ప్రారంభించాలని కోరారు. వసంత పంచమి ఉత్సవాలకు హాజరు కావాలని ఇన్చార్జి మంత్రి సీతక్కను ఎమ్మెల్యే పవర్ రామారావు పాటే కోరారు.

## గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు



**టీ మీడియా, జనవరి 28, చిన్నంబావి:**
చిన్నంబావి మండలం బెక్కెం పెద్ద బిల్కు గ్రామంలో గ్రామ రైతు కమిటీ ఆధ్వర్యంలో సీసీ కెమెరాల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా చిన్నంబావి ఎస్సై జగన్మోహన్ గ్రామంలో సీసీ కెమెరాలు పెట్టాలని గ్రామ ప్రజలకు అ వ గా ా ఎ ్ ా న కల్పించడంతో గ్రామ రైతు కమిటీ స్పందించి గ్రామంలో సీసీ కెమెరాలను గ్రామ పెద్దల సమక్షంలో పెట్టాలని నిర్ణయించడం జరిగింది. అదేవిధంగా గ్రామ ప్రజలు చిన్నంబావి ఎస్సైని స్టేషన్ కు వెళ్లి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు కమిటీ అధ్యక్షులు జె శ్రీను, ఉపాధ్యక్షులు ఎ రాజు, ప్రధాన కార్యదర్శి కమల్ పాషా, కోశాధికారి జుర్రు శేఖర్, జనరల్ సెక్రటరీ ఎన్ ఆంజనేయులు, దేవని హోటల్ రాముడు, డివిన్ కృష్ణ, గుడి పిల్ల నరసింహ, బొరెల్లి చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.



## మంతెన స్వామిమంతెన స్వామికి పరామర్శ

**టీ మీడియా జనవరి 28:ఎండపల్లి,**
మండల కేంద్రంలో డిహెచ్ పిఎస్ జిల్లా కార్యవర్గ సభ్యుడు మంతెన స్వామి తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబాన్ని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్ పరామర్శించారు. ఎండపల్లి గ్రామానికి చెందిన మంతెన ఎల్లవ్వ మృతికి ప్రగాఢమైన సానుభూతి తెలియజేస్తూ సంతాపం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డిహెచ్ పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రాచర్ల సురేష్, జిల్లా సహాయ కార్యదర్శి మంతెన రాజు, సిపిఐ మండల నాయకులు మ్యాకల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ కమిషనర్‌కి ఆహ్వానం



**టీ మీడియా ,జనవరి 28,మేడ్చల్:**
శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ పోచమ్మ తల్లి (ఎస్ ఆర్ నాయక్ నగర్) ఆలయ 20వ వార్షికోత్సవం సందర్భంగా ఫిబ్రవరి 4,5,6,7 తేదీలలో జరగబోయే పూజా కార్యక్రమాలు కు రావాలని కుత్బుల్లాపూర్ డిప్యూటీ కమిషనర్ నరసింహ గారిని ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులు బొబ్బ ప్రసాద్ గారు, ఆలూరి వెంకట శేషయ్య గారు, వై.రాజగోపాల్ రెడ్డి గారు మరియు కాలనీ వాసులు గుబ్బల లక్ష్మీనారాయణ గారు ,పీ.వి. భాస్కర్ రెడ్డి గారు డిప్యూటీ కమిషనర్ నరసింహ గారిని కలిసి ఆలయ వార్షికోత్సవానికి రావాలని ఆహ్వానించడం జరిగింది.

## సీఐను ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులు



**టీ మీడియా ,జనవరి 28, మేడ్చల్ :**
శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ పోచమ్మ తల్లి (ఎస్ ఆర్ నాయక్ నగర్) ఆలయ 20వ వార్షికోత్సవం సందర్భంగా ఫిబ్రవరి 4,5,6,7 తేదీ లలో జరగబోయే పూజా కార్యక్రమాలకు రావాలని ఆలయ కమిటీ సభ్యులు జీడిమెట్ల ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మల్లేష్ ను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సత్యనారాయణ,ఆలయ కమిటీ సభ్యులు బొబ్బ ప్రసాద్, ఆలూరి వెంకట శేషయ్య, వై. రాజగోపాల్రెడ్డి, కాలనీ వాసులు గుబ్బల లక్ష్మీనారాయణ, సిఐని కలిసి ఆలయ వార్షికోత్సవానికి రావాలని ఆహ్వానించడం జరిగింది.



## టీ మీడియా క్యాలెండర్ని ఆవిష్కరించిన సీఐ

**టీ మీడియా, జనవరి28, మేడ్చల్:**
సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని జీడిమెట్ల పోలీస్ స్టేషన్ లో మంగళవారం టీ మీడియా నూతన 2025 క్యాలెండర్ని జీడిమెట్ల పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మల్లేష్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ రిపోర్టర్ ప్రశాంత్, ఎస్ఐలు సత్యనారాయణ, ప్రేమ్ మరియు రాజగోపాల్ రెడ్డి లక్ష్మీనారాయణ, వెంకట శేషయ్య పాల్గొనడం జరిగింది.

## దుండిగల్ సీఐ జన్మదిన వేడుకలు



**టీ మీడియా, జనవరి28, మేడ్చల్:**
సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని మేడ్చల్ దుండిగల్ పోలీస్ స్టేషన్లో లో మంగళవారం సీఐ సతీష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి ఈ వేడుకల్లో ఎస్ఐలు శంకర్, రామ్మోహన్ రెడ్డి మరియు స్టాఫ్ పాల్గొని సీఐ కి మర్యాదపూర్వకంగా సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేపించారు.

## ఆర్చరీ జ్యోతి సురేఖకు ఖేల్‌రత్న ఇవ్వాలి

• ఏపీ హైకోర్టు ఆదేశం



**టీ మీడియా జనవరి 28,విజయవాడ:**
ఆర్చరీ క్రీడాకారిణి వెన్నం జ్యోతి సురేఖకు మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్‌రత్న అవార్డును ప్రదానం చేయాలని యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. జ్యోతి సురేఖకు భారతదేశ అత్యున్నత క్రీడా గౌరవం కల్పించాలని హైకోర్టు సూచించింది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆమె సాధించిన విజయాలు పరిగణలోకి తీసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. అన్ని విషయాలు క్షుణ్ణంగా సమీక్షించిన తర్వాత న్యాయస్థానం తీర్పు వెలువరించింది.తనకు ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డు విషయంలో అన్యాయం జరిగిందంటూ 2023లో హైకోర్టులో జ్యోతి సురేఖ రిట్ పిటిషన్ వేశారు. పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది ఉన్నం మురళీధర్ రావు, ఉన్నం అఖిల్ చౌదరిలు వాదనలు వినిపించారు. కేంద్ర క్రీడలశాఖ నిర్ణయించిన ప్రమాణాల ప్రకారం 148.74 పాయింట్లు పొందారని ఆమె తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. ఖేల్‌రత్నకు ఎంపికైన ఇండియన్ బ్యాడ్మింటన్ క్రీడాకారులు సాత్విక్ సాయిరాజ్ రంకిరెడ్డి, చిరాగ్ శెట్టి 58.5 పాయింట్లు పొందారని న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకొచ్చారు.?ఒకేసారి 3 బంగారు పతకాలు: పిటిషనర్ సాధించిన పాయింట్లను ఎంపిక కమిటీ (సెలక్షన్ కమిటీ) పరిగణనలోకి తీసుకోకపోవడం, సహేతుకమైన కారణం లేకుండా పిటిషనర్‌కు ఖేల్‌రత్న అవార్డును నిరాకరించడం ఎంపిక విధానానికి విరుద్ధమన్నారని వాదనలు వినిపించారు. పిటిషనర్ సాధించిన అవార్డులు, పాయింట్లను కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో 8 మెడల్స్ సాధించారని తెలిపారు. ఈ మెడల్స్ పొందిన వారిలో పిటిషనర్ దేశంలోనే రెండో క్రీడాకారిణి అని ధర్మాసనానికి తెలిపారు. ఏషియన్ గేమ్స్‌లో ఒకేసారి 3 బంగారు పతకాలు సాధించిన మొట్టమొదటి భారత క్రీడాకారిణికి అన్నారు.పిటిషనర్ కన్నా తక్కువ పాయింట్లు పొందిన వారిని ఖేల్ రత్న అవార్డు-2023కి ఎంపిక చేశారని న్యాయవాదులు వాదనలు వినిపించారు. అవార్డుకు ఎంపిక చేసేందుకు క్రీడల్లో గెలుపొందిన పతకాలకు 80 శాతం వెయిటేజ్ పాయింట్లు ఇస్తారని అన్నారు. మిగిలిన 20 పాయింట్లు ఎంపిక కమిటీ విచక్షణ మేరకు ఇస్తుందని తెలిపారు. పతకాల ప్రకారం సురేఖకు 148.74శాతం పాయింట్లు వస్తాయని కానీ ఈ అవార్డుకు ఎంపికైన వేరే క్రీడాకారులు 58.5 పాయింట్లే పొందారని అన్నారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి సురేఖ అవేదనలో న్యాయం ఉందని భావించారు.

## మాధవి హత్య కేసు గురుమూర్తి అరెస్ట్



**టీ మీడియా జనవరి 28,హైదరాబాద్ :**
సంచలనం సృష్టించిన మీర్‌పేట వెంకట మాధవి హత్య కేసులో ఎట్టకేలకు భర్త గురుమూర్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. మంగళవారం ఉదయం ఇంటి వద్ద సీన్ రీకన్‌స్ట్రక్షన్ పూర్తి చేసిన పోలీసులు మధ్యాహ్నం గురుమూర్తిని అరెస్టు చేశారు. మాధవి కనిపించకుండా పోయిందన్న కుటుంబ సభ్యులు చేసిన ఫిర్యాదు మేరకు %ొ% పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న సంగతి తెలిసిందే. అయితే ఆ కేసును ఇప్పుడు మర్డర్ కేసుగా మార్చారు. సాయంత్రం నిందితుడిని పోలీసులు మీడియా ముందు ప్రవేశపెట్టే అవకాశం ఉంది. వెంకట మాధవిని గురుమూర్తి కిరాతకంగా హతమార్చిన విషయం తెలిసిందే. సంచలనం సృష్టించిన ఈ కేసులో దర్యాప్తు లోతుల్లోకి వెళ్లే కొద్దీ విస్మయానికి గురి చేసే విషయాలు వెలుగు చూశాయి. ఆమెను హతమార్చాక.. మలయాళ సినిమా సూక్ష్మదర్శిని ప్రేరణతో మృతదేహాన్ని గురుమూర్తి మాయం చేశాడు. ఆ తర్వాత కూడా సినిమా టికెట్లు బుక్ చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఈ కేసులో రకరకాల ప్రచారాలు మీడియాలో జరిగాయి. ఈరోజు సాయంత్రం ప్రెస్‌మీట్‌లో పోలీసులు ఆ విషయాలపై స్పష్టత ఇచ్చే అవకాశం ఉంది. భార్య మాధవితో గొడవ పడి ఆమెను హతమార్చి.. ఆపై మృతదేహాన్ని కుక్కర్‌లో వేసి ఉడకబెట్టాడు గురుమూర్తి. ఆపై ఆ మాంసాన్ని కమర్షియల్ గ్యాస్ స్టౌవ్‌పై కాల్చాడు. చివరకు ఎముకల్ని పొడి చేసి చెరువులో కలిపాడు. సాంకేతిక ఆధారాలతో గురుమూర్తిని ఇప్పుడు పోలీసులు అరెస్ట్ చేశారు.

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్కి ఆహ్వానం



**టీ మీడియా, జనవరి 28, మేడ్చల్:**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం, షాపూర్ నగర్ లో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆత్మార్పన దినోత్సవం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ గారిని గాజులరామారం, షాపూర్ నగర్ ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఆహ్వానించడంజరిగింది.అనంతరం కూన శ్రీశైలం గౌడ్ గారు వారి ఆహ్వానన్ని స్వీకరించి వైశ్యకుల అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో గాజులరామారం ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ పవన్ కుమార్ గుప్తా, షాపూర్ నగర్ ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ వాస శ్రీనివాస్ గుప్తా, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రసాద్ గుప్తా,శంకర్ గుప్తా, ప్రభాకర్ గుప్తా, జగదీష్, మూర్తి, సంతోష్, శేఖర్, ఉప్పలయ్య, హర్ష, ప్రియాంక, కవిత, గీత, మమత గార్లతో పాటు తదితరులు పాల్గొన్నారు..





## పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం

• ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజ్ ఠాగూర్

**టీ మీడియా,జనవరి 28,గోదావరిఖని :**
ఎన్టీపీసీ ప్రవహిత ప్రాంతాలు అయినటువంటి కాశి పల్లి,మాతంగి కాలనీ,ఎలుకలపల్లి , లక్ష్మీపురం, ఎలకలపల్లి గేట్, గుంటూరుపల్లి, కాశిపెల్లి, కుందనపల్లి, మల్లెలపల్లి, రాజాపురం, మేడిపల్లి, అన్నపూర్ణ కాలనీ, చల్లపల్లి, దుర్గా పల్లి, గోలి వాడ, మల్కాపురం, వీర్లపల్లి, రానాపురం, కన్నాల, బాబుల నాయక్ తండ, జంగాలపల్లి,మొదలగు గ్రామాల ప్రజలు ఎన్టీపీసీ వలన అనేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఆయా గ్రామాల ప్రజల శ్రేయస్సు కోసం,వారి ఆరోగ్యం కోసం అదేవిధంగా ఆయా గ్రామాల అభివృద్ధికి అవసరమైన సౌకర్యాల కల్పన గురించి ఎమ్మెల్యే మక్కన్ సింగ్ అధికారులకు ఆయా గ్రామాల ప్రజలతో కలిసి తమ అభిప్రాయాలను వెల్లడించారు.ఎమ్మార్వో కార్యాలయం నుండి కమిషనర్ ఆఫ్ పోలీసు కార్యాలయం వరకు అసంపూర్తిగా ఉన్న సర్వీస్ రోడ్లను పూర్తి చేయాలి.ఎమ్మార్వో కార్యాలయం నుండి ఎన్టీపీసీ పిటీఎస్ మెయిన్ గేట్ వరకు నిరుపయోగంగా ఉన్న 8 హై టెన్షన్ టవర్లును తొలగించాలి.పోలీస్ కమిషనర్ కార్యాలయం మరియు సోలార్ ప్లాంట్ మధ్యలో ఉన్న ఖాళీ స్థలంలో ఒక్క అధునాతన స్టేడియం స్థానిక ప్రజల ఉపయోగార్థం నిర్మించాలి.గోదావరిఖని,గోలివాడ సమ్మక్కా జాతర జరిగే అభివృద్ధి చేసి దేవాదాయ శాఖకు అప్పగించాలి.ఎన్టీపీసీ పోలీసు స్టేషన్ నుండి ఎమ్మార్వో ఆఫీస్ మధ్యలో పెట్రోల్ బాంక్ నిర్మాణం కోసం 100 ఎం ఎక్స 100 ఎం స్థలాన్ని కేటాయించాలి.ఎన్టీపీసీ ప్రస్తుతం ఉన్న ప్లాంట్లలో మరియు రాబోయే ప్లాంట్లలో స్కిల్డ్, సెమి- స్కిల్డ్, ఆన్- స్కిల్డ్ క్యాటగిరి లలో 100 శాతం స్థానిక నిరుద్యోగ యువతకు మాత్రమే ఉపాధి కల్పించాలి.కాలుష్యం భారిన పడుతున్న మతాంగి కాలనీ ఇళ్లను తరలించి వారికి పునరావాసం కల్పించాలి.కాంట్రాక్టు ఉద్యోగులు,వారి కుటుంబ సబ్యులకు అన్ని వసతులతో కూడిన హాస్పిటల్ ను ఏర్పాటు చేసి వైద్య సౌకర్యాలు అందించాలి.కాంట్రాక్టు కార్మికుల,అవుట్ సోర్సింగ్ కార్మికుల కనీస వేతనాలు,అలవెన్స్ లు పెంచాలి.360 కోట్ల రూపాయలు ప్రభావిత డివిజన్ల,గ్రామాలలో మౌలిక వసతుల అభివృద్ధి కొరకు కమ్యూనిటీ హాళ్లు, స్కూల్స్,రోడ్స్,డ్రైనేజీ, నిర్మాణం కోసం నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలి.సి.ఎస్ ఆర్ నిధులు కేవలము రామగుండం నియోజకవర్గంలో మాత్రమే ఖర్చు చేయాలి.రామగుండం చెరువు పునరుద్ధరణ చేపట్టాలి (ఆష్ పౌండ్)ఎన్టీపీసీ పోలీసు స్టేషన్ నుండి మార్కెట్ వరకు ఉన్న ఖాళీ స్థలంలో 100 షాప్ ల నిర్మాణం చేపట్టాలి.పైన పేర్కొన్న ప్రధాన డిమాండ్లను పరిశీలించి రామగుండం నియోజకవర్గంలో ఉన్నటువంటి ఎన్టీపీసీ సంస్థ రామగుండం అభివృద్ధికి అండగా ఉండాలని,ఎన్టీపీసీ ప్రభావిత ప్రాంతాల ప్రజల మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రజా అభిప్రాయ సేకరణ జరుగుతున్న ప్రదేశం వద్దకు వెళ్లి తమ అభిప్రాయాలను తెలియజేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్,అడిషనల్ కలెక్టర్,ఎన్టీపీసీ ప్రభావిత ప్రజలు,మేయర్ అనిల్ కుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# మ్యాట్రిమోనీలో రిజిస్టర్ చేసుకున్నారా?

- కేటుగాళ్లుంటారు భద్రం



**టీ మీడియా జనవరి 28,హైదరాబాద్ బ్యూరో:**
హైదరాబాద్‌కు చెందిన మధ్యవయస్కుడు భార్య దూరమవడంతో మరో పెళ్లికి సిద్ధమయ్యాడు. డైవోర్స్? మ్యాట్రిమోనీ యాప్‌లో పేరు రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. అక్కడ పరిచయమైన ఓ మహిళ తాను వైద్యురాలినని, భర్తకు విడాకులిచ్చి ఒంటరిగా ఉంటున్నానంటూ యువకుడితో మాటలు కలిపింది. అతనితో సాన్నిహిత్యం పెరిగాక పెళ్లి ప్రతిపాదన తెచ్చింది. అనుమానంతో అలా కొన్ని రోజులయ్యాక తనకు అత్యవసరంగా రూ.5 లక్షలు కావాలని తీసుకుంది. తిరిగి ఇవ్వకపోవడం, పెళ్లంటే వాయిదా వేస్తూ వచ్చింది. దీంతో అనుమానం వచ్చిన యువకుడు సైబర్?క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. వివాహ పరిచయ వేదికలే అడ్డాగా నకిలీ ఫొటోలు, సమాచారంతో ఎంతోమందిని మోసగించినట్టు పోలీసులు నిర్ధారించారు. కొత్త ఏడాది 20 రోజుల వ్యవధిలోనే మూడు పోలీస్? కమిషనరేట్ల పరిధిలో 10కిపైగా ఈ తరహా ఫిర్యాదులు అందాయి.సాకులు చెప్పి డబ్బులు కాజేస్తారు : ఉన్నత చదువులు కెరీర్?లో స్థిరపడాలని యువత పెళ్లి వాయిదా వేస్తున్నారు. ఇలా అన్నీ సమకూరాయనే సరికి మూడు పదుల వయసు దాటుతోంది. జోడి దొరకడం కష్టమవుతోంది. ఇదే ఆసరాగా చేసుకుంటున్న మాయగాళ్లు డేటింగ్, మ్యాట్రిమోనీ యాప్?లో, వెబ్?సైట్లలో వేర్వేరు పేర్లు, అందమైన ఫొటోలను జతచేసి రిజిస్ట్రేషన్ చేసుకుని యువతను నమ్మిస్తున్నారు. అనంతరం కుటుంబ సభ్యులకు అనారోగ్యం, ప్రమాదాల బారిన పడ్డామని సాకులు చెప్పి అవతలి వ్యక్తి నుంచి వీలైనంత సొమ్ము కాజేస్తారు.ఒక్కసారి డబ్బులొచ్చాక ఫోన్లు స్విచ్ఛాఫ్ చేస్తారు. ఇటీవల నగరంలో పట్టుబడిన ఓ నిందితుడు ఇలా 40 మంది యువతులను మోసగించినట్టు దర్యాప్తులో తేలింది. శివారు ప్రాంతానికి చెందిన దంపతులు ఇదే తరహాలో డైవోర్స్? మ్యాట్రిమోనీ యాప్?, వెబ్?సైట్?లో పేర్లు నమోదు చేసుకుని రూ.1.50 కోట్లు కొట్టేశారు. చాలీచాలని ఉద్యోగంతో జీవితాన్ని నెట్టుకొస్తున్న యువతీ యువకులు అదనపు రాబడి కోసం మోసాలకు పాల్పడుతున్నారు. తమకు విల్లాలు, విదేశాల్లో ఉద్యోగం ఉన్నాయని పరిచయమైన వారి వాట్సాప్?కు ఫొటోలు పంపించి టోకరా వేస్తున్నారు. తాజా కేసుల్లో నిందితులు ఏపీ, తెలంగాణకు చెందిన వారే ఉంటున్నారు. మణికొండలోని గేటెడ్ కమ్యూనిటీ చిరునామాతో ఒక యువకుడు 60 మందిని బురిడీ కొట్టించాడు.

### గోప్యత పాటిస్తేనే మంచిది

సామాజిక మాధ్యమాలు, వాట్సాప్ ఫోన్‌కాల్స్, మెసేజ్‌ల ద్వారా మోసగాళ్లు పెళ్లి ప్రతిపాదన తీసుకొస్తారు. వెబ్?సైట్లు, యాప్స్?లో నకిలీ ప్రొఫైల్స్?తో రిజిస్టర్? చేసుకుని వధూ, వరుల కోసం వెతికే ఎంతోమందిని మోసగిస్తున్నారు. అవతలి వ్యక్తుల వివరాలు పూర్తిగా తెలియకుండా, పరిశీలించకుండా ఒక నిర్ణయానికి రావొద్దని... పరిచయమైన కొద్దిసమయంలోనే పెళ్లి చేసుకుంటామంటూ చెప్పే వారితో కాస్త జాగ్రత్తగా వ్యవహరించాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు. క్షేత్రస్థాయిలో సమాచారాన్ని నిర్ధారించుకోకుండా సానుకూల నిర్ణయం తీసుకుని ఆర్థికంగా, మానసికంగా నష్టపోవద్దు

## వాహనాల జీవిత కాలాన్ని పెంచేలా చూసుకోవాలి

- టైర్లు, బ్యాటరీలు అందజేసిన జిల్లా ఎస్పీ




**టీ మీడియా, జనవరి 28, వనపర్తి బ్యూరో :**
పోలీసు అధికారులు, సిబ్బంది తమ విధులలో భాగంగా ఉపయోగించే పోలీస్ వాహనాల యొక్క టైర్లు బ్యాటరీలు, క్రమం తప్పకుండా నిర్ణీత సమయంలో మార్చుకోవాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. మంగళవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో వనపర్తి పోలీసు ఎం.టి. విభాగం. రిజర్వ్ ఇన్స్పెక్టర్, ఏ, శ్రీనివాస్ (పి టి ఓ) పోలీస్ ట్రాన్స్పోర్ట్ ఆర్గనైజేషన్ హైదరాబాద్ విభాగం నుండి వచ్చిన స్పేర్ పార్ట్శ్, టైర్లు, బ్యాటరీలు,పోలీసు వాహనాలకు (ఫోర్ వీలర్ టు వీలర్) వాహనాలకు వనపర్తి జిల్లా ఎస్పి రావుల గిరిధర్ అందజేశారు. కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖ గౌరవం మీ చేతుల్లో ఉందనే విషయం గుర్తుంచుకుని, క్రమశిక్షణతో విధి నిర్వహణ చేస్తూ వాహనాల నిర్వహణ సక్రమంగా చేయాలని సూచించారు. అతి వేగంతో వెళ్లకూడదని, ప్రతి ఒక్కరూ వాహనాన్ని తమ స్వంత వాహనం లాగా చూసుకుంటూ శుభ్రంగా పోలీసుశాఖ క్రమశిక్షణ ప్రతిబింబించేలా చూడాలన్నారు. ఘటనా స్థలానికి వెళ్లే సమయంలో, ఎస్కార్ట్, నేర పరిశోధన ప్రాంతాలకు, వెళ్లే సమయంలోనూ వాహన సామర్థ్యానికి అనుగుణంగా వాహనాలను నడపాలని, నిర్దేశించిన వేగం మించకుండా జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. వాహనాలను పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, వాహనంలోపల, బయట శుభ్రంగా ఉండే విధంగా చూసుకో వాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు, వేగ పరిమితి, ఇతర నిబంధనల పట్ల స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. హైవేల మీద ప్రయాణం చేసే సమయంలో వేగనియమాలు విధిగా పాటించాలని, వాహనాల ఇంజన్ ఆయిల్, బ్రేక్, క్లచ్ అయిల్స్, కూలెంట్ అయిల్స్ ను ఎప్పటికప్పుడు పరిశీలించాలని, సమయానికి అనుగుణంగా ఆయిల్ మార్పు చేసుకుంటూ టైర్లలో గాలి సక్రమంగా ఉండేలా చూడాలని, స్పీడ్ బ్రేకర్ల వద్ద వాహనాల వేగాన్ని తగ్గించి వాహనాల జీవితకాలాన్ని పెంచేలా చూసుకోవాలని సూచించారు.పోలీస్ స్టేషన్ల వారీగా వాహనాలను ఎం.టి. రిజర్వ్ ఇన్స్పెక్టర్. పరిశీలించి నివేదిక సమర్పించాలని ఎస్పీ ఆదేశించారు. వాహనాల నిర్వహణ సక్రమంగా ఉండే వారిని గుర్తించి వారికి రివార్డులు ఇచ్చి ప్రోత్సహించడంతో పాటు, నిర్వహణ సరిగా లేని వారిపై చర్యలు తీసుకుంటామనిఆయన తెలిపారు.వాహనాల పార్కింగ్ సమయంలోనూ ఇతరులకు ఇబ్బంది కలగకుండా చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు , డిసిఆర్బి డిఎస్పి, ఉమా మహేశ్వరరావు , వనపర్తి సిఐ, క్రిష్ణ, కొత్తకోట సీఐ. రాంబాబు, ఆత్మకూర్ సిఐ, శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, శ్రీనివాస్, అప్పలనాయుడు ఎం.టి. విభాగం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వేరుశనగ రైతుల ఆగ్రహం

- అచ్చంపేట వ్యవసాయ మార్కెట్‌లో ఉద్రిక్తత



**టీ మీడియా జనవరి 28,అచ్చంపేట:**
నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట వ్యవసాయ మార్కెట్‌లో సోమవారం వేరుశనగ రైతుల ఆందోళనతో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. వ్యాపారులు, కమీషన్ ఏజెంట్లు కలిసి దోచుకుంటున్నారని, తక్కువ ధరకు పంట కొనుగోలు చేస్తున్నారంటూ ఆందోళన చేశారు. మార్కెట్ చైర్మెన్, అధికారులు వ్యాపారులకు సహకరిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్కెట్ కార్యాలయంలోని ఫర్నీచర్ ధ్వంసం చేశారు. మార్కెట్ కమిటీ సెక్రటరీ నర్సింహులు, చైర్‌పర్సన్ భర్త మల్లేష్‌తో వాగ్వాదం.. తోపులాట జరిగింది. ఈ క్రమంలో చైర్‌పర్సన్ రజిత భర్త చొక్కా చినిగిపోయింది. క్వింటాల్ వేరుశనగ పంటకు ప్రభుత్వ మద్దతు ధర రూ.7200 ధర ఉండగా.. వ్యాపారులు, కమీషన్ ఏజెంట్లు కుమ్మక్కై రూ.4500 నుంచి 6500 మాత్రమే ధర పెడుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టం చేసి పంట పండిస్తే దోచుకుంటున్నారని, వేరుశనగ పంట విత్తనాలు క్వింటాకు రూ.14వేలు కొని సాగు చేస్తే.. పంటకు రూ.4 వేలు, 5వేలు ఇస్తామంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ రమేష్, సిబ్బందితో కలిసి మార్కెట్‌కు చేరుకుని బందోబస్తు ఏర్పాటు చేశారు. రైతులను కార్యాలయం నుంచి బయటకు పంపించి తాళం వేశారు. రైతులు ఆవేశాలకు పోయి నష్టపోవద్దని సూచించారు. దాంతో రైతులు అంబేద్కర్ చౌరస్తాలో రోడ్డుపై బైటాయించారు.

# లడ్డూ మహోత్సవంలో అపశృతి

- కుప్పకూలిన 65 అడుగుల ఎత్తైన వేదిక
- ఏడుగురు భక్తులు మృతి



**టి మీడియా, జనవరి28,బాగ్‌పత్:**
ఉత్తరప్రదేశ్‌లోని బాగ్‌పత్‌లో మంగళవారం ఉదయం ఘోర ఘటన చోటు చేసుకుంది. ఆదినాథ్ ఆలయంతో ఏర్పాటు చేసిన నిర్వాణ లడ్డూ మహోత్సవం సందర్భంగా మాన్ స్తంభ్ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన ఓ స్టేజీ ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో తొక్కిసలాట చోటు చేసుకుంది. 50 మందికి పైగా భక్తులు స్టేజ్ కింద పడిపోయారు. ఈ ప్రమాదంలో ఏడుగురు భక్తులు మరణించగా.. మరో 40 మందికిపైగా భక్తులు తీవ్రంగా గాయపడ్డారు. తొక్కిసలాటను అదుపు చేసేందుకు యత్నించిన ఐదుగురు పోలీసులు కూడా ఈ ప్రమాదంలో గాయపడ్డారు. బరౌత్ నగరంలోని కొత్వాలి ప్రాంతంలోని గాంధీ రోడ్డులో ఈ ఘటన జరిగింది. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలిస్తున్నారు. డీఎం అస్మితాలాల్, ఎస్పీ అర్పిత్ విజయవర్గీయ ఆసుపత్రులకు చేరుకుని క్షతగాత్రులను పరామర్శించారు.శ్రీ దిగంబర్ జైన్ డిగ్రీ కళాశాల మైదానంలో లడ్డూ నిర్వాణ మహోత్సవం కింద మతపరమైన కార్యక్రమం జరగాల్సి ఉంది. ఇందుకోసం 65 అడుగుల ఎత్తులో చెక్కలతో వేదికను నిర్మించారు. దానిపై 4-5 అడుగుల ఎత్తున్న దేవుడి విగ్రహం పెట్టారు. దేవుడి విగ్రహాన్ని సందర్శించడానికి భక్తులు చెక్కలతో నిర్మించిన మెట్లు ఎక్కుతున్నారు. ఇంతలో అధిక బరువు కారణంగా దానికి నిర్మించిన మెట్లు విరిగిపోయాయి. దీంతో స్టేజీ మొత్తం కుప్పకూలింది. దీంతో పలువురు భక్తులు స్టేజీ కింద పడిపోయారు. దీంతో భక్తులు తమ ప్రాణాలు కాపాడుకోవడానికి భయంతో అటుఇటు పరుగులు తీయడంతో తొక్కిసలాట జరిగింది. క్షతగాత్రులను ఆస్పత్రిలో చేర్పించారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. పోలీసు ఉన్నతాధికారులు, అధికారులు సంఘటనా స్థలంలో పరిస్థితిని సమీక్షిస్తున్నారు.బాగ్‌పత్ జిల్లాలో జరిగిన ఈ ఘటనపై ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్పందించారు. వెంటనే ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు వేగవంతం చేయాలని, క్షతగాత్రులకు సరైన చికిత్స అందించాలని సీఎం యోగి అధికారులను ఆదేశించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



## భారత మత్స్యకారులపై శ్రీలంక నేవీ కాల్పులు

- హైకమిషనర్‌కు భారత విదేశాంగ శాఖ సమన్లు

**టీ మీడియా జనవరి 28,పుదుచ్చేరి:**
భారత్‌కు చెందిన మత్స్యకారులపై శ్రీలంక నేవీ కాల్పులు జరపడంపై విదేశాంగ శాఖ తీవ్రంగా స్పందించింది. ఈ ఘటనలో ఐదుగురు గాయపడ్డారు. వీరిలో ఇద్దరు మత్స్యకారులు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. దీనిపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ శ్రీలంక రాయబారికి భారత్ సమన్లు జారీ చేసింది. అటు కొలంబోలోని భారత హైకమిషన్ కూడా ఈ విషయాన్ని శ్రీలంక విదేశాంగశాఖ ముందు లేవనెత్తినట్లు తెలిపింది.

**అసలేం జరిగిదంటే?**
మంగళవారం తెల్లవారుజామున భారత్‌కు చెందిన 13 మంది మత్స్యకారులు చేపల వేటకు వెళ్లారు. వారు డెఫ్ట్ (నెడున్ దీవి) ద్వీపం సమీపంలోని అంతర్జాతీయ సముద్ర జలాల సరిహద్దును దాటగానే శ్రీలంక నౌకాదళం చుట్టుముట్టి అరెస్టు చేసేందుకు యత్నించింది. ఈ క్రమంలో తప్పించుకునేందుకు యత్నించిన మత్స్యకారులపైకి నౌకాదళం కాల్పులు జరిపింది. దీంతో ఐదుగురికి గాయాలయ్యాయి. మత్స్యకారులందరినీ అరెస్టు చేయడమే కాకుండా వారు వినియోగించిన ఓడను సీజ్ చేశారు.గాయపడిన ఐదుగురిలో పలువురు పుదుచ్చేరిలోని కరైకల్ వాస్తవ్యులు కాగా, మిగతావారు తమిళనాడుకు చెందినవారని అధికారులు తెలిపారు. ఐదుగురు మత్స్యకారులకు జాఫ్నాలోని ఒక బోధనాస్పత్రిలో చికిత్స జరుగుతోందని, ప్రస్తుతం వారి పరిస్థితి నిలకడగానే ఉందన్నారు. జాఫ్నాలోని భారత రాయబార కార్యాలయం అధికారులు ఆస్పత్రికి వెళ్లారు. భారతీయ మత్స్యకారులకు అందుతున్న చికిత్సపై ఆరా తీశారు. ఆ మత్స్యకారులకు, వారి కుటుంబాలకు అన్ని రకాల సాయం చేస్తామని తెలిపారు.

**విదేశాంగ మంత్రికి పుదుచ్చేరి సీఎం లేఖ**
శ్రీలంక నౌకాదళం అరెస్టు చేసిన భారత మత్స్యకారులను విడుదల చేయించేందుకు చర్యలు చేపట్టాలని కోరుతూ విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్‌కు పుదుచ్చేరి సీఎం ఎన్.రంగస్వామి లేఖ రాశారు. అరెస్టయిన మత్స్యకారుల్లో ఆరుగురు పుదుచ్చేరిలోని కరైకల్ వాస్తవ్యులని, ఏడుగురు తమిళనాడుకు చెందిన వారని లేఖలో ప్రస్తావించారు. ఈ వివరాలను పుదుచ్చేరి సీఎం కార్యాలయంలో ఓ ప్రకటనలో వెల్లడించింది.

**రంగంలోకి భారత విదేశాంగ శాఖ**
ఈ ఘటన నేపథ్యంలో దిల్లీలోని శ్రీలంక తాత్కాలిక హైకమిషనర్‌కు భారత విదేశాంగ శాఖ సమన్లు పంపింది. 'భారత మత్స్యకారులపైకి సైనిక శక్తిని ప్రయోగించడం అనేది ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదయోగ్యం కాదు. మత్స్యకారులకు సంబంధించిన అంశాన్ని మానవీయ కోణంలోనే చూడాలి. వాళ్లు కేవలం జీవనోపాధి కోసమే సముద్రంలోకి వస్తారని మనం గుర్తుంచుకోవాలి' అని శ్రీలంక తాత్కాలిక హైకమిషనర్‌కు ఎంఈఏ సూచించింది. కొలంబోలోని భారత హైకమిషన్ కూడా ఈ అంశంపై శ్రీలంక విదేశాంగ శాఖకు తన నిరసనను తెలియజేసింది.




## పార్టీ సిద్ధాంతాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- ప్రజాపునాది పెరుగుదలపై దృష్టి సారించండి
- రాష్ట్ర రాజకీయాలను కులాలు నియంత్రిస్తున్నాయి
- సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు ఎ.విజయరాఘవన్

**టీ మీడియా జనవరి 28,సంగారెడ్డి:**
పార్టీ సైద్ధాంతిక అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు ఏ.విజయరాఘవన్ సూచించారు. ప్రజాసంఘాల కార్యక్రమాలు, సభ్యత్వం పెరుగుతున్నా ప్రజా పునాది ఎందుకు మెరుగు కావడం లేదనే విషయంపై దృష్టిసారించాలని పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో సొంత బలాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉందని నొక్కిచెప్పారు. పార్టీ శాఖలే ఉద్యమాల ద్వారా ప్రజలను, కార్మికులను, యువతను ప్రభావితం చేయాలని అన్నారు. ఆత్మవిమర్శ చేసుకోవడం ద్వారా పనితీరును మెరుగుపరుచుకోవాలన్నారు. తెలంగాణ రాజకీయాలను డబ్బు, మద్యం, కులాలు ప్రభావితం చేస్తున్నాయన్నారు. అన్ని తరగతుల్లోనూ కుల రాజకీయాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ మత, విభజన రాజకీయాలను కొనసాగిస్తున్నదన్నారు. కేరళలో ఆ రాష్ట్ర సీఎం పినరయి విజయన్‌ను మోడీ ఇన్ దోతి అంటూ కాంగ్రెస్ అవమానిస్తున్నదన్నారు. ఇండియా బ్లాక్‌లో ఉన్న కాంగ్రెస్ ఈ తరహా వ్యాఖ్యలు చేయడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇబ్బందులు, కష్టాలు ఎన్ని వచ్చినా పార్టీని నిర్మిస్తూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. బలహీనతలను సవరించుకోవాలన్నారు. పార్టీ విస్తరణకు మిలిటెంట్ పోరాటాలు చేయాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు. ప్రజల్లోకి వెళ్లడానికి కొత్త సవాళ్లను ఎదుర్కోవాల్సి వస్తున్నదనీ, అయినా, వెరవాల్సిన అవసరం లేదని అభిప్రాయపడ్డారు.

## అక్రమ వలసదారులపై వేటు

**(మొదటి పేజీ తరువాయి...)**
హైతీ, నికరాగువా దేశాల నుంచి ఫైనాన్సియల్? స్పాన్సర్స్? సాయంతో ఆన్‌లైన్‌లో తాత్కాలిక పని అనుమతులు వచ్చే విధానాన్ని కూడా రద్దు చేశారు.
అక్రమ వలసదారులకు అడ్డుకట్ట వేయడానికి శాండియాగో, ఎల్‌పాసోల్లో 1,500 మంది సైనికులను అమెరికా మోహరించింది. 1878 చట్టం ప్రకారం పౌర చట్ట అమలులో సైనిక ప్రమేయాన్ని నిషేధిస్తుంది. ఈ నిషేధంపై ట్రంప్ పాజిటివ్ సంకేతాలు ఇచ్చారు. నిర్బంధం, రవాణా వంటి వాటిల్లో సైన్యం సహాయం చేయవచ్చని ట్రంప్ ఆర్డ?ర్?లో పేర్కొన్నారు. అంతేకాకుండా పాఠశాలలు, ఆస్పత్రులు, ప్రార్థనా స్థలాల వంటి ప్రదేశాల్లో అరెస్ట్? చేయకూడదనే విధానాన్ని కూడా అమెరికా ప్రభుత్వం తొలగించింది.

**ఇంకేమున్నాయి**
అమెరికాలోకి ప్రవేశించే ముందు విదేశాలల్లో తనిఖీ చేసిన శరణార్థులను పునరావాసం కల్పించడాన్ని ట్రంప్ నిలిపివేశారు. ఈ పనిని ట్రంప్ మొదటిసారి అధ్యక్షుడుగా ఉన్నప్పుడే చేశారు. కానీ జో బైడెన్ వచ్చాక తిరిగి ప్రారంభించారు. తాత్కాలిక వసతి, ఉద్యోగ శిక్షణ, ఇతర సహాయాలను అందించే పనులను వెంటనే నిలిపివేయాలని విదేశాంగ శాఖ చెప్పినట్లు సంబంధిత గ్రూపులు తెలిపాయి. ఇమ్మిగ్రేషన్ కోర్టులు, సంక్లిష్ట చట్టాల గురించి చెప్పే కార్యక్రమాలను నిలిపివేయాలని న్యాయశాఖ తెలిపిందని సహాయ బృందాలు పేర్కొన్నాయి. అక్రమ వలసలకు అడ్డుకట్ట వేసేందుకు ఇక ట్రంప్ అధ్యక్షుడైన తొలి రోజునే 1868 రాజ్యాంగ సవరణ ప్రకారం అమెరికాలో జన్మించిన వారికి వచ్చే సహజ పౌరసత్వంపై వేటు వేశారు.

**విద్యార్థుల్లో భయం**
వివిధ దేశాలకు చెందిన వీసాలపై అమెరికాకు వచ్చి చదువుకుంటున్న విద్యార్థుల్లోనూ భయం నెలకొంది. చదువు కోసం కావాల్సిన డబ్బులు సంపాదించడం కోసం చాలా మంది పార్ట్‌టైం ఉద్యోగాలు చేస్తుంటారు. ప్రభుత్వ యంత్రాంగం తీసుకుంటున్న తాజా చర్యలతో ఇలాంటి విద్యార్థులు హడలిపోతున్నారు. తమను ఎక్కడ లక్ష్యంగా చేసుకుంటారోనని ఆందోళన చెందుతున్నారు.




## సర్పంచ్ ఎన్నికలపై బిగ్ అప్డేట్...

- సీఎం రేవంత్ కీలక నిర్ణయం..

**టి మీడియా,జనవరి 28,హైద్రాబాద్ బ్యూరో :**
తెలంగాణ పల్లెల్లో సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల హడావుడి మొదలైంది. సర్పంచ్ ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడు వస్తుందా అని పోటీ చేయాలనుకునే అభ్యర్థులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.
నాయకులు గ్రామాల్లోనే మకాం వేసి, మంచి చెడులు అన్నిటితో సంబంధం లేకుండా ప్రతి కార్యక్రమంలో పాల్గొంటూ ఓటర్లతో సాన్నిహిత్యం పెంచుకుంటున్నారు. అంతేకాకుండా, గ్రామ అభివృద్ధి హామీలతో మేనిఫెస్టో విడుదల చేసి ప్రజలను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు. అయితే ఈ ఎన్నికల ప్రక్రియ అంతా వచ్చే నెలలోనే పూర్తి అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. సర్పంచ్ ఎన్నికలపై రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకోవడం కోసం సంబంధిత పంచాయితీ రాజ్ అధికారులతో రేపు సమీక్ష నిర్వహించనున్నట్లు సమాచారం. ఈ సమీక్షలో ఎన్నికల కార్యాచరణపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఈ సమీక్షలో తీసుకున్న నిర్ణయాన్ని ఈసీకి వెల్లడిస్తే.. ఎన్నికల సంఘం తేదీలను ఖరారు చేయనుంది. అయితే ఈ ప్రక్రియ అంతా ఫిబ్రవరిలోనే పూర్తి చేసేలా ప్రభుత్వం యోచిస్తున్నట్లు ఊహాగానాలు వెల్లడవుతున్నాయి. మరో ఈ ఎన్నికలతో పాటుగా టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు కూడా ఒకేసారి నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోందట.
ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు, రైతు భరోసా పథకాలు జనవరి 26న ప్రారంభమయ్యాయి. పంచాయతీ ఎన్నికలకు ఇది సరైన సమయం కావొచ్చని ఎమ్మెల్యేలు ప్రతిపాదన ఇచ్చినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 14 నెలలు కావస్తుండడంతో రేవంత్ పాలనపై కొంత మేర వ్యతిరేకత వస్తోందని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. పథకాలు విడుదల చేసిన వెంటనే ఎన్నికలు నిర్వహిస్తే.. లబ్ధిదారుల ఓట్లను క్యాష్ చేసుకోవచ్చనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం.
స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు తేల్చడం కీలకమైన విషయం. కోర్టు ఆదేశాల ప్రకారం, ప్రభుత్వం ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేసి రాష్ట్ర వ్యాప్తంగా అధ్యయనం చేయించింది. కమిషన్ సిద్ధం చేసిన నివేదిక త్వరలో సర్కార్‌కు సమర్పించనున్నారు. ఈ నివేదికపై కేబినెట్ భేటీలో చర్చించి, ఆమోదం పొందిన తర్వాత హైకోర్టుకు సమర్పించే అవకాశం ఉంది.
ఇక బీసీ రిజర్వేషన్లపై అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, కమిషన్ నివేదిక ఆధారంగా తీర్మానం ప్రవేశపెట్టి ఆమోదం కోసం కేంద్రానికి పంపాలని ప్రతిపాదన ఉందని సమాచారం. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే పంచాయతీ ఎన్నికల ప్రక్రియపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వనుంది. అయితే రేపటి సమీక్షలో దీనిపైన కూడా నిర్ణయం తీసుకుని కేంద్రానికి నివేదిక సమర్పించే అవకాశం ఉంది.

**నోటిఫికేషన్‌పై అంచనాలు**
ఫిబ్రవరి తొలి వారంలో సర్పంచ్ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే, దీనిపై అధికారిక సమాచారం త్వరలో రానుంది. గత ఏడాది ఫిబ్రవరి 1న సర్పంచ్‌ల పదవీ కాలం ముగియడంతో, గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది.

## మళ్లీ అధికారంలోకి వచ్చేది మేమే

**(మొదటి పేజీ తరువాయి...)**
ప్రభుత్వాన్ని నిలదీసేందుకు మరోసారి నల్లగొండ జిల్లా వేదికగా మారాలని అన్నారు.

**కాళేశ్వరంతో నల్లగొండ సస్యశ్యామలం**
నీళ్లు లేక తీవ్ర కరువుతో అల్లాడిన ఉమ్మడి నల్లగొండ జిల్లాను కాళేశ్వరం ప్రాజెక్టుతో సస్యశ్యామలమైన జిల్లాగా మార్చిన గొప్ప నేత కేసీఆర్ అని కొనియాడారు. ఈ ప్రాజెక్టు నీటితో టేయిలాండ్ ప్రాంతాలైన తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ నియోజకవర్గాల్లో వేలాది ఎకరాలకు సాగునీరు అందుతుందని చెప్పారు. రుణమాఫీ పేరుతో ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఆరోపించారు. రాష్ట్రంలో నూటికి నూరు శాతం రైతులకు రుణమాఫీ జరిగిందని నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని శాసనసభలో సవాలు విసిరినా రేవంత్ రెడ్డి తోకముడిచారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి సొంత ఊరు కొండారెడ్డిపల్లి, లేదా కొడంగల్ నియోజకవర్గాలకు వెళ్లి రైతులతో బహిరంగ విచారణ చేద్దామని నూటికి నూరు శాతం రుణమాఫీ జరిగిందంటే తాను రాజకీయ సన్యాసానికి సిద్ధంగా ఉన్నానని సవాల్ విసిరిన రేవంత్ రెడ్డి ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. శాసనసభ ఎన్నికల ముందు కేసీఆర్ రైతులకు రైతుబంధు చెల్లించేందుకు రూ .7600 కోట్లు అకౌంట్ లో సిద్ధంగా ఉంచితే కేసీఆర్‌కు ఎక్కడ ఓట్లు పడతాయోనన్న దుర్బుద్ధి తో ఎలక్షన్ కమిషన్ కు ఫిర్యాదు చేసి రైతు బంద్ ను ఆపేసిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని దుయ్యబట్టారు.